కర్నూలు | నంద్యాల
వార్త

8 ఏప్రిల్ 2026 బుధవారం పేజీలు 4


# ప్రతి నీటి చుక్కను.. భూమిలోకి ఇంకేలా చేయాలి

**: నీటి భద్రత కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష**

**కర్నూలు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**
ప్రతి నీటి చుక్కను భూమిలోకి ఇంకిపోయేలా చేయడమే నీటి భద్రత" కార్యక్రమం ప్రధాన లక్ష్యయమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. భూగర్భ జలాలను పెంచుకునేందుకు బోర్‌వెల్స్‌తో పాటు ఇతర మార్గాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఉన్న ప్రమాణాన్ని 6 మీటర్లకు తగ్గించడంతో నీటి వినియోగంలో మరింత జాగ్రత్త అవసరమని తెలిపారు. జిల్లాలో పాత చెరువులు, ఫీడర్ ఛానల్స్, కాలువలను పునరుద్ధరించి పూడికతీత, చెత్త తొలగింపు వంటి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఒక చెరువు నుండి మరొక చెరువుకు అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా నీరు వృథా కాకుండా నిల్వ ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి ట్యాంకు, ఫీడర్ ఛానల్ సమర్థంగా పనిచేయాలనీ, వర్షపు నీరు వృథా కాకుండా నిల్వ చేసేందుకు అవసరమైన చోట తాత్కాలిక ట్యాంకులు నిర్మించే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఈ పనులను అనుసంధానం చేయాలని, ఏప్రిల్ 12లోగా పనులను గుర్తించి, 15లోగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని సూచించారు. తుంగభద్ర ఉపనది పరిధిలో ఉన్న సుమారు 35 చెరువుల (క్యాస్కేడ్లు) పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక



ఉండాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జలాల మట్టం సగటు 6.6 మీటర్లుగా ఉందని, కోసిగి మండలంలో నీటి మట్టం తగ్గిపోయిన నేపథ్యంలో అక్కడ సంరక్షణ చర్యలు అత్యవసరమని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ నరసింహారెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే అధికారి..
# రెండు మండలాలు..!



- : రైతుల కష్టాలు రెట్టింపు
- : రెవెన్యూ కార్యాలయం వద్ద గుమిగూడుతున్న రైతులు
- : తక్షణమే రెగ్యులర్ తహాశీల్దార్ నియామకం చేయాలి
  - రైతు సంఘాల డిమాండ్

**రెండు పెద్ద మండలాలకు ఒకే తహాశీల్దార్ బాధ్యతలు అప్పగించడం వల్ల ఎమ్మిగనూరు మరియు నందవరం మండలాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎమ్మిగనూరు మండల రెగ్యులర్ తహాశీల్దార్ ను ఆదోని మండల ఇంచార్జ్ తహాశీల్దారుగా శేషఫణిని అధికారులు బదిలీ చేసారు.నందవరం మండలానికి చెందిన రెగ్యులర్ తహాశీల్దార్ శ్రీనివాసులు ప్రస్తుతం నందవరం చేస్తూ ఎమ్మిగనూరులో ఇన్‌చార్జ్ తహాశీల్దార్‌గా పనిచేస్తున్నారు.ఇందుకు రెండు పెద్ద మండలాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు మండలాల పరిపాలన బాధ్యతలు ఒకే అధికారిపై ఉండటం వల్ల రెవెన్యూ సేవలు పూర్తిగా మందగించాయి.**

• వివరాలు 2లో



**ఎమ్మిగనూరు టౌన్, మార్చి 30, ప్రభాతవార్త:**
నందవరం మండలంలో సుమారు 19 రెవెన్యూ గ్రామాలు సోమలగూడూరు, చిన్నకొత్తిలి, ధర్మాపురం, ముగుతి, గంగవరం, గురుజాల, హాలహర్వి, ఇబ్రహీంపురం, నందవరం, పాత నందవరం వంటి కీలక గ్రామాలు ఉన్నాయి. అదేవిధంగా ఈ మండల పరిధిలో 13 గ్రామ సచివాలయాలు పనిచేస్తున్నాయి. ఇక ఎమ్మిగనూరు మండలంలో కూడా దాదాపు 19-20 రెవెన్యూ గ్రామాలు ఉండగా,

# ఉద్యోగం చిన్నది.. ఆస్తులు పెద్దవి..!

**కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉద్యోగుల అక్రమార్జన**





**కష్టపడి ఎదగడం ప్రతి ఒక్కరి లక్ష్యం. సాధారణ ఉద్యోగం నుంచి క్రమబద్ధంగా ఎదగడం సహజం. కానీ కొందరి ఎదుగుదల ప్రజల్లో సందేహాలు, అనుమానాలు రేపుతుంది. కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఒకరిద్దరు చిన్న ఉద్యోగులు పెద్దపెద్ద ఆస్తులు వెనకేసుకోవడం ఆ శాఖలోనే పెద్ద ఎత్తున చర్చనీయాంశం అవుతోంది.**

**కర్నూలు ఏప్రిల్ 07 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఆరోపణలు ఏమిటి?మార్కెట్ యార్డుకు వచ్చే సరుకులను పూర్తిగా నమోదు చేయకుండా, కొంత భాగాన్ని జీరో ట్రేడ్‌గా.. చూపి బయటకు తరలిస్తున్నారని ఆరోపణ. దీంతో మార్కెట్ కమిటీకి రావాల్సిన ఫీజులు తగ్గి, ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం జరుగుతోంది.ఉల్లి కొనుగోళ్లలో ..80 లక్షల దుర్వినియోగం ఇప్పటికే అమ్ముడైన ఉల్లి సరుకును మళ్లీ అమ్మకానికి పెట్టి, అదే సరుకును పలుమార్లు ప్రభుత్వానికి విక్రయించినట్లు ఆరోపణ. ఈ అక్రమాలతో సుమారు ..రూ.80 లక్షల.. ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైనట్లు పేర్కొన్నారు. సీఎఫ్ఎంఎస్ నిధుల దుర్వినియోగంరాష్ట్రంలో అమలులో ఉన్న సీఎఫ్ఎంఎస్ ఆర్థిక నిబంధనలను ఉల్లంఘించి, ఛైర్మన్ అనుమతి లేకుండానే కోట్ల రూపాయల నిధులను వినియోగించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఆదాయానికి మించిన ఆస్తులుఒకప్పుడు సాధారణ స్థితిలో ఉన్న అధికారులు ఇప్పుడు భవంతులు, భూములు, పోలో, స్కోడా, ఇన్నోవా వంటి లగ్జరీ కార్లు కొనుగోలు చేశారని ఆరోపణ. వీటికి వారి అధికారిక ఆదాయం సరిపోతుందా అనే ప్రశ్నలు ఉత్థరిస్తున్నాయి.రాజకీయ అంశం అక్రమాల వెనుక కొంతమంది ప్రభావశీల రాజకీయ నాయకుల మద్దతు ఉందని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే ఇలాంటి అక్రమాలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. నిజం ఎలా బయటపడాలిఈ ఆరోపణల నిజానిజాలు తెలియాలంటే మార్కెట్ కమిటీ కార్యాలయం మరియు సంబంధిత అధికారుల కార్యాలయాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించాలని డిమాండ్ వస్తోంది. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖలు సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ వ్యవహారం ప్రజల మధ్య భారీ చర్చనీయాంశమవుతోంది.



## కూలీల వలసల నివారణ..
# బాధ్యత.. ఏవరిది?

- ఉపాధి లేకపాయో...పస్తులు తప్పకపాయ
- వలసలకు వెళ్లి ప్రమాదబారీన పడుతన్న వైనం
- ఉపాధి పనులు కల్పించాలంటూ కూలీల అవేదన

**పేద మధ్య తరగతి ప్రజల కోసం కూలీలు వలసలు వెళ్లకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లోనే ఉపాధి పనులు కల్పించి వారికి తోడ్పాటుగా ఉపాధి హామి పథకం తీసుకువచ్చింది. కానీ వాటి అచరణలో మాత్రం ఉపాధి కూలీలకు పనులు కల్పించడంలో అధికారులు అంతులేని నిర్లక్ష్యం.. పేదల కూలీల పాలిట శాపంగా మారింది.**

**బండిఆత్మకూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్తః**
మండలంలోని 20 గ్రామ పంచాయితీల్లో దాదాపు వేల సంఖ్యలో ఉపాధి కూలీలున్నారు. కానీ పనులకు వెళ్తున్నది మాత్రం వందల్లోనే. దీనిని బట్టి బండిఆత్మకూరు మండలంలో అధికారులు ఉపాధి హామి పట్ల ఎంత చిత్త శుద్ధితో పనిచేస్తున్నారో అవగతం అవుతుంది, మండలంలో ఉపాధి పనులు కల్పించకపోవడంలో పొట్టకూటి కోసం ఇతర జిల్లాలైన కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాలకు ప్రాణాలను అరచేతిలో పెట్టకొని వలసలు వెళ్తున్నారు. మండలంలో దాదాపు 1000 నుంచి 1500 మంది కూలీలు ప్రతిరోజు పక్కజిల్లాలకు పనులకు వెళ్లాల్సి ఉంది. ఈక్రమంలో చాల చోట్ల ప్రమాదాలు జరిగి వాహనాలు బోల్తాపడి ప్రాణాలో పోగొట్టుకున్న దాఖలాలున్నాయి. కాళ్లచేతులు విరిగి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వైనం ఉంది. ఇంత జరుగుతున్నా మండలంలో ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ప్రతిరోజు ప్రజా సంఘాల నాయకులు ఉపాధి కూలీలు ఉపాధి పనులు కల్పించండంటూ అని ఆకలి కేకలు వేస్తున్నా పట్టించుకునే నాధుడు లేడన్నారు.

**వలసలు నివారిస్తారా..పరిహారం ఇస్తారా?**
రామచంద్రుడు సిపిఎం నాయకుడుః బండిఆత్మకూరు మండలంలో ఉపాధి కూలీల వలసలు అపుతారా ప్రమాదాలు జరిగిన వారికి పరిహారం ఇస్తారా అంటూ సీపీఎం నాయకులు రామచంద్రుడు అధికారులను డిమాండ్ చేశారు. మండలంలో 20 గ్రామ పంచాయితీల్లో అరకొరగా పనులు కల్పిస్తున్నారని పూర్తిస్థాయిల పనులు కల్పించకపోవడంపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి పేద కూలీలు పక్కా జిల్లాలకు వెళ్లి ప్రమాదాలబారీన పడుతున్నారు. దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టిసారించి బండిఆత్మకూరు మండలంలో ఉపాధి పనుల కల్పనలో నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.



# వేసవిలో.. పుచ్చకాయల సందడి

- బనగానపల్లెలో పెరిగిన గిరాకీ కేజీ రూ.25-30కే లభ్యం..
- ఎండల నుంచి ఉపశమనం కోసం ప్రజల మొగ్గు

**బనగానపల్లె ఏప్రిల్ 7 ప్రభాతవార్త:**
వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బనగానపల్లె పట్టణంలో పుచ్చకాయల సందడి ఊపందుకుంది. మండుతున్న ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు పెద్ద ఎత్తున పుచ్చకాయలను కొనుగోలు చేస్తుండడంతో మార్కెట్ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారులు, పెట్రోల్ బంకు కూడలి కొత్త బస్టాండ్ పాత బస్టాండ్ వీధుల పక్కన పుచ్చకాయల దుకాణాలు వరుసగా కనిపిస్తున్నాయి. వ్యాపారులు వివిధ జిల్లాలు, సమీప ప్రాంతాల నుంచి పండ్లను దిగుమతి చేసుకుని విక్రయిస్తున్నారు. ఈ ఏడాది వేసవి ప్రారంభం నుంచే పుచ్చకాయల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ధరలు అందుబాటులోనే ప్రస్తుతం పుచ్చకాయలను కేజీకి రూ.25 నుంచి రూ.30 వరకు విక్రయిస్తున్నారు. తక్కువ ధరలో లభించడం వల్ల అన్ని వర్గాల ప్రజలు సులభంగా కొనుగోలు చేస్తున్నారు. కుటుంబాలుగా వచ్చి పెద్ద మొత్తంలో పుచ్చకాయలను కొనుగోలు చేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఎండల తీవ్రత పెరగడంతో చల్లని పదార్థాలపై ప్రజల ఆసక్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో పుచ్చకాయల కొనుగోలు అధికంగా జరుగుతోంది. చల్లదనాన్ని ఇచ్చే సహజ పండుగా పుచ్చకాయలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. పుచ్చకాయలో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల శరీరానికి తేమను అందించి డీహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను తగ్గించి తక్షణ శక్తిని అందిస్తుంది. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటం వల్ల వేసవిలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వైద్యులు కూడా వేసవికాలంలో పుచ్చకాయలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. వేసవిలో దాహాన్ని తీర్చుకోవడానికి



పుచ్చకాయలు ఎంతో ఉపయోగకరమని ప్రజలు పేర్కొంటున్నారు. చవక ధరలో లభించడం, తక్షణ శక్తిని ఇవ్వడం వంటి కారణాలతో ప్రతి ఇంట్లో పుచ్చకాయలకు ప్రాధాన్యం పెరిగిందని అంటున్నారు. ఈసారి వేసవి ప్రారంభం నుంచే అమ్మకాలు బాగా ఉన్నాయని వ్యాపారులు తెలిపారు. ఎండలు కొనసాగుతున్నంత వరకు పుచ్చకాయల గిరాకీ మరింత పెరిగే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు. మొత్తానికి, బనగానపల్లె పట్టణంలో పుచ్చకాయల విక్రయాలు జోరుగా సాగుతుండగా, వేసవి ముగిసే వరకు ఈ సందడి కొనసాగుతుందని స్పష్టంగా కనిపిస్తోంది.



# కర్మాగారాల్లో.. భద్రత తప్పనిసరి

**: ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి**
**: మాక్ డ్రిల్లులు, సేఫ్టీ ఆడిట్లు నిరంతరం నిర్వహించాలి**



**కర్నూలు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**
జిల్లాలోని కర్మాగారాల్లో భద్రతకు అవసరమైన చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఫ్యాక్టరీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశంలో కర్మాగారాల్లో భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని కర్మాగారాలు నిర్దేశిత ప్రమాణాల మేరకు భద్రతా చర్యలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మాక్ డ్రిల్లులను తరచుగా నిర్వహించాలని ఆదేశించారు. ఫైర్, పోలీస్, రెవెన్యూ, వైద్య తదితర అత్యవసర విభాగాలు ఈ మాక్ డ్రిల్లుల్లో పాల్గొని సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదకర కర్మాగారాల్లో సబ్ కమిటీలు సమర్పించిన నివేదికల మేరకు భద్రతా చర్యలను సమీక్షించాలని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి భద్రతా ప్రమాణాల అమలు పర్యవేక్షించాలన్నారు. అదనంగా సేఫ్టీ ఆడిట్లను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. కర్మాగారాల్లో ప్రమాదాలు నివారించేందుకు తీసుకుంటున్న చర్యలు, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టోల్ ఫ్రీ నంబర్లు తదితర వివరాలను ప్రజలకు తెలియజేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని యాజమాన్యాలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి జిల్లాలోని కర్మాగారాల పరిస్థితిని వివరించారు. టీజీవీ ఎస్ఆర్ఏపీసీ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హెచ్‌పీసీఎల్ సంస్థల ప్రతినిధులు తమ సంస్థల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ, డీఎంహెచ్‌వో కామేశ్వర ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ కిషోర్ రెడ్డి, ఇతర సభ్యులు మరియు పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై.. అప్రమత్తంగా ఉండాలి

**: ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి**

**పెద్దకడబూరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
మండల పరిధిలో హనుమాపురం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ మహాయోగి లక్ష్మమ్మ డిగ్రీ కాలేజ్ నందు వార్షికోత్సవం వేడుకలు మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని తెలిపారు. మొబైల్ మరియు సోషల్ మీడియాను అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగించి చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు అలాగే విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు మహిళా విద్యార్థులు ధైర్యంగా చదువుకుని తమ లక్ష్యాలను సాధించాలని, చదువుతో



పాటు స్వీయ రక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు మొబైల్ మరియు సోషల్ మీడియాను జాగ్రత్తగా ఉపయోగించాలని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అపరిచితులతో పరిచయాలు పెంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు ధైర్యంగా ముందుకు సాగుతూ చదువుతో మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, మంచి ప్రవర్తనతో కుటుంబానికి మరియు సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకుల బృందం పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# గర్భిణీలు, బాలింతలు - ఎండలో జాగ్రత్తలు తప్పనిసరి

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
కర్నూలు మెడికల్ కాలేజీలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు గర్భిణీలు, బాలింతలు, చంటి బిడ్డలను ఎండవేడిమి నుంచి జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, తగినంత నీరు త్రాగడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం





అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి "స్వచ్ఛత - ఆరోగ్యానికి పునాది", "నిరోధమే ఉత్తమ చికిత్స" అనే సందేశాలను ప్రజలకు చేరవేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భార్యపై అనుమానం.. వృద్ధుడి దారుణ హత్య..!

**: మూడు రోజుల తర్వాత వెలుగులోకి ఘటన**
**- బనగానపల్లెలో కలకలం**


**బనగానపల్లె, ఏప్రిల్7 ప్రభాతవార్త :**
మండలం లోని నందవరం గ్రామంలో బాయిగడ్డ వీధిలో భార్యపై అనుమానం పెంచుకున్న ఓ వృద్ధుడు తన భార్యను దారుణంగా హత్య చేసి పరారైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతురాలు వెంకట లక్ష్మమ్మ (60) కాగా, భర్త వెంగన్న (68) ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.





2లో

# ఇంటింటికి ఉచిత విద్యుత్ అందడమే లక్ష్యం.. : ఎమ్మెల్యే



**తుగ్గలి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** సామాన్యుల ఇంటి విద్యుత్ భారాన్ని తగ్గించి ప్రతి ఇంటినీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చే ప్రధాన మంత్రి సూర్యఘర్ ఉత్సవ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. మంగళవారం జొన్నగిరి గ్రామంలో ప్రదాన మంత్రి ఉత్సవ్ సూర్య ఘర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సాధారణ మధ్య తరగతి కుటుంబాలకు నెలవారీ విద్యుత్ బిల్లులు పెను భారంగా మారాయని, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా ఈ భారం సున్నాకు చేరుతుందన్నారు. ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్దపీత వేస్తూ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎటువంటి ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తోందని వారు ఈ అవకాశాన్ని నూటికి నూరు శాతం వినియోగించుకోవాలని కోరారు. సొంత అవసరాలకువాడుకోగామిగిలిన విద్యుత్‌ను నెట్ మీటరింగ్ పద్దతిలో గ్రిడ్‌కు అనుసంధానం చేయవచ్చు. తద్వారా ప్రభుత్వం నుండి ప్రజలే డబ్బులు పొందే అవకాశం ఉందని ఎమ్మెల్యే వివరించారు. ఈ పథకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలనిట్రాన్స్‌కో అధికారులకు, సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. దరఖాస్తు ప్రక్రియలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈలు మహేశ్వం రెడ్డి, సుజాత, పంచాయితీ కార్యదర్శి నారాయణ స్వామి, వీఆర్వో రంగస్వామి, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర నాయకుడు తిమ్మయ్య చౌదరి, గిరిజన సలహా మండలి కమిటీ సభ్యులు వెంకటపతి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, సొసైటి చైర్మన్ అప్పా వేణుగోపాల్, స్థానిక టిడిపి సీనియర్ నాయకుడు బాలన్న, మాజీ సర్పంచ్ ఓబులేష్, విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి, యువ నాయకుడు విద్దె వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, లక్ష్మణస్వామి, హోటల్ మల్లి, జయరాముడు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాధాకృష్ణ చెత్త పలుకు.. నీచానికి పరాకాష్ట..

**: మా మహిళల జోలికి వస్తే తాట తీస్తాం.. : మావిగన్ దెబ్బకు టీడీపీ కూటమి కుదేలు**
**: బద్ధలవుతున్న అమరావతి అవినీతి కోటలు : అందుకే ఏబీఎన్ రాధాకృష్ణ నీచ విన్యాసాలు**
**: నీది కొత్త పలుకు కాదు.. చెత్త పలుకు : ఏబీఎన్ రాధాకృష్ణపై మండిపడ్డ మంత్రాలయం ఎమ్మెల్యే**



**మంత్రాలయం, ఏప్రిల్ 07, ప్రభాతవార్త;** ఏబీఎన్ రాధాకృష్ణ కొత్త పలుకులో అత్యంత దిగజారి వైఎస్సార్సీపీ నేతలు, నాయకుల కుటుంబాలు, వారి భార్యల గురించి మాట్లాడడం ఆయన నీచబుద్ధికి నిదర్శనమని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాధాకృష్ణ కడుపుకి అన్నం తినే మనిషి అయితే ఇలాంటి వ్యాఖ్యలు చేయడని, అతడి చండాలమైన భాషను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్ననరన్నారు. రాధాకృష్ణ నీ నీచమైన చరిత్ర గురించి అందరికీ తెలుసునని, అలాంటి నువ్వు మహిళల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నీ మీద వచ్చిన విమర్శలకు ఏ రోజైనా సమాధానం చెప్పే ధైర్యం ఉందా.. అని ప్రశ్నింఆచరు. ఎన్టీఆర్ నుంచి పార్టీని గుర్తును డబ్బును లాక్కోవడంలో చంద్రబాబుకి బ్రోకర్ వ్యవహరించిన రాధాకృష్ణ చరిత్ర అందరికీ తెలుసునని చెప్పారు. **– మావిగన్‌తో అమరావతి కోటకు బీటలు...** జగన్ ప్లాన్‌బీగా ప్రతిపాదించిన మావిగన్ (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్తఓ కూటమి నేతల అవినీతి కోటలు బద్ధలవుతున్నాయని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి చెప్పారు. ఆ భయంతోనే ఎల్లో మీడియా జుగుప్సాకరంగా వ్యక్తిత్వహననానికి దిగుతోందని మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని పై ప్లాన్‌బీగా జగన్ ప్రతిపాదించిన మావిగన్‌పై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోందన్నారు. ఇది చూసి ఓర్వలేక చంద్రబాబు తన ఎల్లో ముఠాను రాక్షసుల్లా రంగంలోకి దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియాలో నెగిటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారన్నారు. రాజధాని పేరుతో కూటమి కోట్ల రూపాయలు దోచుకుని దాచుకోవడం కోసమని మావిగన్ తప్పుదోవ పట్టించేందుకు ఏబీఎన్ ఇలాంటి నీచ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే క్షమాపణ చెప్పకపోతే ప్రజలు, మహిళలు నడిరోడ్డుపై బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఒక్క అమరావతి ప్రాంతానికే కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తే మిగతా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయని, అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో మావిగన్‌ను జగన్‌మోహన్‌రెడ్డి ప్లాన్‌బీగా ప్రకటించారని వివరించారు. అమరావతికి పెట్టే ఖర్చులో కొంతైనా సీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల కోసం ఖర్చు చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

## గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యం



**కొత్తపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్తః** గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యమైన సంఘటన మండలంలోని సిద్దేశ్వరం గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సిద్దేశ్వర గ్రామపరిధిలోని బెల్లం కామాక్షమ్మ ఆలయం దిగువన కృష్ణానది వెనక జలాల్లో మంగళవారం మధ్యాహ్నా సమయంలో ఒక మృతదేహం లభ్యమయిందని తెలిపారు. సుమారు 30 నుంచి 40 సంవత్సరాల వయసు గల మృతదేహం దస్తులు లేకుండా కడపుభాగం చీలిపోయి అంతర్భాగాలు బయటకు వచ్చిన స్థితిలో ఉండగా రెండు మోకాళ్ళకు పసుపురంగ నైలాన్ సుమారు 20 కిలోల రాయి కట్టి నీటిలో పడవేసినట్లు తెలిపారు. మణికట్టు వద్ద కూడ తాడుతో కట్టిన గుర్తులు గాయాలరూపంలో ఉన్నాయని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తిని కొందరు ఏకారణంలో హత్యచేసి అధారాలు లేకుండా చేయడానికి కృష్ణానదిలో పారేసి నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని నదిలో మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గోకవరం విఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ తెలిపారు. ఈసంఘటనతో కృష్ణానది వెంట వున్న మత్స్యకారులు ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియక భయాందోళనకు గురవుతున్నారు.

## బనగానపల్లెలో సామాజిక సమరసత సమ్మేళనం



**బనగానపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఈ నెల 8వ తేదీ (బుధవారం) సాయంత్రం 5.30 గంటలకు పట్టణ శివారులోని రవ్వలకొండ ఎస్ఆర్‌బీసీ కాలువ వద్ద ఉన్న శ్రీ హట్టి మునిస్వామి దేవస్థానంలో విశ్వ హిందూ పరిషత్ బనగానపల్లె ప్రఖండం ఆధ్వర్యంలో సామాజిక సమరసత సమ్మేళనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వ హిందూ పరిషత్ న్యూఢిల్లీ కేంద్ర సహ సంఘటన మహా మంత్రి హాజరుకానున్నారు. సమాజంలో ఐక్యత, సమరసత పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ గెలగాని ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని కుల సంఘాల ప్రతినిధులు మరియు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. హిందూ ఐక్యవేదిక సభ్యులు, బనగానపల్లె మండలంలోని అన్ని కుల సంఘాల బాధ్యులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ విషయాన్ని బనగానపల్లె ప్రఖండ అధ్యక్షులు రమణారెడ్డి, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో పునరుద్ధరించాలి



**బనగానపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఎస్సీ కులాల జాబితాలో సీరియల్ నెంబర్ 9 నుంచి తొలగించబడిన బేడ బుడగ జంగం కులాన్ని తిరిగి ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ బనగానపల్లె పట్టణంలోని బేడా బుడగ జంగాల కాలనీలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని చిన్న స్వామి, ఆర్.సి. జంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మరియు బేడ బుడగ జంగాల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 21వ శతాబ్దం అణగారిన కులాల హక్కుల సాధన శతాబ్దమని పేర్కొన్నారు. ఇతర అణగారిన వర్గాలు సంఘటితమై తమ హక్కుల కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్నప్పటికీ, బుడగ జంగాలు మాత్రం కళను వృత్తిగా నమ్ముకుని గ్రామాలు తిరుగుతూ బుర్రకథలు, యక్షగానాలు చెప్పుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అలాగే, ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 20032025న అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ విభాగం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి, బేడ బుడగ జంగం కులాన్ని మళ్లీ షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగ సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు తాటికొండ నారాయణ, ఎంఎస్పీ జాతీయ నాయకుడు చిలుక రాబిన్‌సన్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా అధ్యక్షుడు శివ నారాయణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు దుర్గయ్య మాదిగ, రాష్ట్ర నాయకుడు కోలా కళ్యాణ్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న మున్నయ్య మాదిగ, మండల నాయకుడు శ్రీను మాదిగతో పాటు బుడగ జంగాల యువ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్యశిబిరము



**నంద్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్తప్రతినిధి :** జల్లాఓ మీడియా ప్రతినిదుల అరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరము విజయవంతముగా ముగిసింది. మంగళవంంరము నంద్యాల పట్ణంలోని గాందీనగరు లఅర్బన్ హెల్త్‌సెంటరు లో ఉదయంయ 9గంటల నుండి మద్యహ్నాము 2గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరు రాజకుమారి రిబ్బన్ కట్‌చేసి శిబిరాన్ని ప్రారంబించారు. అనంతరము శిబిరాన్ని పరిశీలించిన కలెక్టరు అక్కడి ఏర్పాట్లపూ దియంహెచ్‌ఓను అడిగి తెలుసుకుని సంతృపిక్త వ్యక్తం చేవారు. ఈసందర్బమగూ కలెక్టరు మాట్లాడుతూ ప్రస్తుత సమాజములో అరోగ్యంపై అవగాహణ పెంపు అత్యంత అవసరమని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులు ఎప్పటికప్పుడు తీరిక లేని జీవితాన్ని గడుపుతున్నందున వారి అరోగ్యంపై ప్రత్యేక శ్రర్ద అవసరమని తెలిపారు. ఈ నేపద్యములో మీడియా ప్రతినిదుల కోసం ప్రత్యేకంగాఉచిత అరోగ్య తనికీ కార్యమ్రాన్ని ఏర్పాటు చేసినుట్ల వివరించారు. ముఖ్యంగా ప్రివెంటివ్ హెల్త్ (ముందస్తుఅరోగ్య సంరక్షణ) పై అవగాహణ పెంపు చాలా కీలకమని మీడియా మిత్రులకు సరైన అరోగ్య జ్ఞానము ఉంటే అది సమాజంతో విస్తృ స్థాయిలో ప్రజలకుచేరుతుందన్నార. అందువల్ల మీడియా ప్రతినిదులందరూ ఈ అవకావాన్ని వినియోగించుకోవాలని అమె సూచించారు. ఈ శిబిరములో రక్తపరీక్షల అనంతరము నిపుణ వైద్యలు జర్నిలిస్టులకు అరోగ్య సలహాలు అంచడముతో పాటు అవసరమైప మందులను కూడా ఉచితం గా పంపినీ చేశారు. జర్నిలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించారు.

## సర్పంచుల సేవలు మరువలేనివి

**– ఎంపీడీఓ విజయలలిత**




**హొళగుంద, ఏప్రిల్ 07, ప్రభాతవార్త;** సర్పంచుల సేవలు మరువలేనిని ఎంపీడీఓ విజయలలిత పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం ఈనెల 2వ తేదీతో ముగియడంతో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచులకు ఎంపీడీఓ విజయలలిత, డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శులు సన్మానం చేశారు. సర్పంచులకు శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయలలిత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామాల్లో అభివృద్ధి పనులకు సర్పంచులు ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే తాగునీటి, పారిశుధ్యం, వీధిలైట్లు, డ్రైనేజీ, సీసీ రోడ్ల కోసం ఎంతగానో తోడ్పాటునందించారన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలువదిరంగమ్మ, సులవుఆయి సర్పంచ్ మౌలాలి, ఎల్లార్తి గిరి, పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ షఫీ, రంగస్వామి, రాజశేఖర్‌గౌడ్, రాజ్‌కుమార్, ఉమామహేశ్వరి, రామాంజనేయులు, నాగరాజు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయం తనిఖీ..




**చాగలమర్రి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మంగళవారం చాగలమర్రి శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రంథాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలకు పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. నామీద నమ్మకం ఉంచి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అభివృద్ధి చేయుటకు తన వంతు బాధ్యతగా నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రారంభం నుండి చాగలమర్రి శాఖ గ్రంథాలయం అద్దె భవనాల్లో ఉంటూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పాఠకులనుంచి ఆళ్లగడ్డ శాసనసభ్యులకు విన్నవించడం జరిగిందన్నారు. ప్రస్తుతం శిధిలావస్థలో ఉన్న గ్రంథాలయం ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో నిర్మించిన నూతన శాఖ గ్రంథాలయానికి సాధ్యమైనంత తొందరగా అక్కడికి తరలించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో గ్రంథాలయ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నామన్నారు. సుమారు 15 కోట్ల రూపాయలు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయాలకు రావాల్సి ఉందన్నారు. ఉమ్మడి జిల్లాల్లో 39 గ్రంథాలయాలు సొంతంగా ఉన్నాయని మిగిలినవి కూడా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాలో చాగలమరి, పాములపాడు, పగడాలలో సొంతభవనాలు పూర్తయ్యాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు పాఠకులకు, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు కూడా అందుబాటులో గ్రంథాలయాల్లో ఉంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈయన వెంట గ్రంథాలయ జిల్లా సెక్రెటరీ ప్రకాష్, ఏ ఈ హరి, చాగలమర్రి శాఖ గ్రంథాలయ ఉద్యోగి రామచంద్రుడు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ముగిసిన ప్రజా ప్రతినిధుల పాలన..



**చాగలమర్రి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ప్రజా ప్రతినిధుల పాలన ముగియడంతో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ప్రత్యేక అధికారులను నియమించారు. చాగలమర్రి మండలంలోని 19 గ్రామపంచాయతీలలోని పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసిందని ఎంపీడీవో తాహిర్ హుస్సేన్ తెలిపారు. మల్లె వేముల, గొట్లూరు, కల్వట్లపల్లె, బ్రాహ్మణ పల్లె, పెద్ద బోధనం, కే పి తండా, చిన్న వంగలి, పెద్ద వంగలి గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారిగా మండల తాసిల్దార్ విజయకుమార్‌ను నియమించడం జరిగింది. మేజర్ గ్రామ పంచాయతీ అయినా చాగలమర్రి, ముత్యాలపాడు, గోడిగనూరు, నేలంపాడు, మద్దూరు, వనిపెంట, తోడేళ్లపల్లె, చిన్న భోదనం, గ్రామపంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో తాహిర్ హుస్సేన్‌ను నియమించారు. ఈ మేరకు వారికి కేటాయించిన గ్రామాలలో బాధ్యతలను చేపట్టారు. అభివృద్ధి మంచినీటి కొరత, పరిపాలన సౌలభ్యం, తదితర విషయాలపై పర్యవేక్షణ జరుగుతుందని వారు తెలిపారు.

## మల్లేపల్లి వద్ద తూము ఏర్పాటుతో వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుంది



**వెల్దుర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలం లోని మల్లేపల్లి గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ నుంచి తూమును ఏర్పాటు చేస్తున్నామని జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు అన్నారు. తూము ఏర్పాటుకు సంబంధించి మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి హంద్రీనీవా కాల్వ వద్దకు వెళ్లి పరిశీలించారు. ఇరిగేషన్ ఈఈ ప్రసాద్ రావు, డిఈ హరి ప్రసాద్, ఏఈ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన చర్చించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు సహకారంతో రైతుల మేలుకై ఈ తూమును ఏర్పాటు చేస్తున్నామన్నారు. తూము ఏర్పాటు చేయడంతో దాదాపు 20 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తూము ఏర్పాటు చేసి నార్లపురం, బొమ్మిరెడ్డిపల్లి, మల్లేపల్లి గ్రామాల రైతుల పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అలంకొండ నబి సాహెబ్, మండల టిడిపి నాయకులు మర్రి శ్రీరాములు పాల్గొన్నారు.

## ఒకే అధికారి.. రెండు మండలాలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** బనవాసి, దేవిబెట్ట, దైవందిన్నె, ఏనుగుబాల, గార్లదిన్నె, గుడికళ్, కే.తిమ్మాపురం, కడిమెట్ల, కడివెళ్ల, కలగొట్ల , కందనాతి, కోటెకల్, మల్కాపురం, పార్లపల్లి, పెసలదిన్నె, రాళ్లదొడ్డి, సర్దార్ పురం, సోగనూరు, చల్లకుడ్లూరు వంటి గ్రామాల రైతులు సేవల కోసం కార్యాలయాలపై ఆధారపడుతున్నారు. ఒక చోట ఉంటే మరొక చోట ఖాళీ. ఆయన లేని చోట పనులేవీ జరగవని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం తహశీల్దార్ ఎమ్మిగనూరులో ఉంటే నందవరం రైతులు కార్యాలయం వద్ద ఎదురు చూడాల్సి వస్తోంది. అదే విధంగా నందవరానికి వెళ్లినప్పుడు ఎమ్మిగనూరు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రెండు మండలాల్లోనూ పనులు ఆలస్యమవుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూతిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా కీలక పనులు పెండింగ్ లోఉన్నాయి. భూమి రికార్డుల సవరణలు, పాసుబుక్కులు, వారసత్వ ధృవపత్రాలు, సర్వేలు, ఫీల్డ్ పరిశీలనలు, బ్యాంకు రుణాలకు అవసరమైన పత్రాల కోసం ఆఫీసులకు వచ్చే జనాల తదితర పనులు పెండింగ్ లో ఉన్నాయి. ఇవి అన్నీ నెలల తరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. **రైతుల ఆవేదన :** కడివెళ్ల గ్రామానికి చెందిన తోట రంగస్వామి మాట్లాడుతూ, నాకు 2.5 ఎకరాల భూమి ఉండగా, సర్వేలో 1.83 ఎకరాలు మాత్రమే చూపించారు. మూడు నెలలుగా తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. చిన్న పని కోసం కూడా పలుమార్లు రావాల్సి వస్తోంది” అని వాపోయారు. పాలనలో లోపాలపై విమర్శలుఇంత పెద్ద రెండు మండలాలకు ఒకే తహశీల్దార్‌ను నియమించడం ప్రభుత్వ పరిపాలనలో లోపంఉన్నట్లు స్పష్టంగా చూపుతోంది. గ్రామాలలో రీ సర్వేలో అవకతవకలు, జాయింట్ ఎల్పీయంలు, ఆర్ ఓ ఆర్ కేసులు ఇలా అనేక సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. త్వరతగతిన ఎమ్మిగనూరుకు రెగ్యులర్ తహశీల్దార్ ను నియమించాలని లేని పక్షంలో రైతులతో కార్యాలయం ముట్టడికి దిగుతాం.

## భార్యపై అనుమానం.. వృద్ధుడి దారుణ హత్య..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఇంటికి తాళం వేసి ఉండటంతో పాటు లోపల నుంచి దుర్వాసన వస్తుండటంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి పరిశీలించగా, రక్తపు మడుగులో వెంకట లక్ష్మమ్మ మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహం ఉబ్బిపోయి ఉండటంతో సుమారు మూడు రోజుల క్రితమే హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, భార్యపై అనుమానం పెంచుకున్న వెంగన్న, బలమైన కర్రతో ఆమె తలపై దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిలో తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. వెంగన్న గొర్రెల కాపరిగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. వెంకట లక్ష్మమ్మ పొలాల్లో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది. భర్త తరచూ అనుమానంతో గొడవలు పెట్టేవాడని స్థానికులు తెలిపారు. భర్త వేధింపులు భరించలేక వెంకట లక్ష్మమ్మ కొన్నిసార్లు తన కుమారులు, కుమార్తెల వద్దకు వెళ్లి ఉండేదని, మూడు నెలల క్రితం తిరిగి గ్రామానికి వచ్చినట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు నందివర్గం ఎస్ఐ భూపాలుడు తెలిపారు.. పరారీలో ఉన్న నిందితుడు వెంగన్న కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

## మన ఊరి బడే.. మన పిల్లల భవిష్యత్ ..!



**పెద్దకడబూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మన ఊరిలో ఉండే ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ భూపాల్, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు యుటిఎఫ్ తలపెట్టిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిద్దాం, మన ఊరి బడిని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా పెద్దకడబూరు బస్టాండ్ నందు మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు అందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేది ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమేనని, ప్రభుత్వ పాఠశాలలు పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థుల భవిష్యత్తును గొప్పగా మారుస్తాయని వారు అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధన ఉందని, మంచి అనుభవం, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందని కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లల్ని చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిగినీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ నల్లారెడ్డి పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మున్సిపల్ పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులకు మార్చి నెల వేతనాలు నిలిపివేయడంపై మంగళవారం ఎమ్మిగనూరులో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి కె. ఇస్మాయిల్, జిల్లా కమిటీ సభ్యుడు బి. రాముడు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు ఆలస్యం చేయడం అన్యాయమన్నారు. నిత్యావసర సరుకులు, గ్యాస్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల జీవనభారం మరింత పెరిగిందని తెలిపారు. నెల 7వ తేదీ అయినప్పటికీ జీతాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి జోక్యం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శాంతిరాజు, ఆరిఫ్, శ్రీనివాసులు, నాగరాజు, ఖాజా, కేసన్న, అలాగే సిఐటియు నాయకులు ఏ. సురేష్, బి. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైనవారికి నోటీసులు జారీచేయండి



**పగిడ్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి ఎంపీడీవో సుమిత్రమ్మకు సూచించారు. మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మండల మల్లేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి రాని అధికారులు సిబ్బంది గ్రామాల్లో ఏమి పనులు చేస్తార నీ అన్నారు. గతంలో తహసిల్దార్ మండల సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే వారినీ ఈ తహసిల్దార్ హాజరు కావడంలేదన్నారు. డిప్యూటీ తాసిల్దార్ మురళి మాట్లాడుతూ మండలంలో 27 రేషన్ షాప్ లున్నాయని 1 తేదీ నుండి 17వ తేదీ వరకు వినియోగదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామనీ, 65 ఏళ్లు పైబడిన వారికి 20 తేది నుండి 30 తేదీ వరకు పంపిణీచేస్తున్నామనీ. బియ్యం చక్కెర, రాగులు పంపిణీ చేస్తున్నామన్నారు. డీలర్లు 2 లేక 3 రోజులు రేషన్ పంపిణీ చేసి ఏమైనా అడుగుతే తమ్ము పడడం లేదని నమ్మ బలుకుతున్నారని జెడ్పిటిసి పుల్యాల దివ్య, కో ఆప్షన్ సభ్యులు అస్లాం భాష అన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పని సరిగాయి చర్యలు చేపడతామని డిప్యూటీ ఎమ్మార్వో మురళి సమాధానం ఇచ్చారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండటం వల్ల పిల్లలు భయందోళన చెదుతున్నారని, తొలగించమని పలుమార్లు ట్రాన్స్ కో అధికారి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని ఎంఈఓ సుభాన్ సభ దృష్టికి తెచ్చారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పొలం పనులు వెళ్లే వారు ఉదయం 9 గంటలకు పని ముగించుకొని సాయంత్రం 3 గంటల అనంతరం పనులు చేపట్టాలనీ, ఎక్కువగా ఎండలు మండుతున్నాయి, కావున మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లే వెళ్లరాదనీ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ అనిల్ తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ జెఈ శివకుమార్ మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా కేసులు దృష్టిలో ఉంచుకొని వీటిని వాడుకోవాలన్నారు. నీటి సమస్య ఏదైనా ఉంటే తమ దృష్టికి తేవాలని తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మే నెల నుండి బీపీజీఏ రామచిగా మార్చడం జరుగుతుందనీ ఏపీవో మద్దిలేటి తెలిపారు ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని త్వరగా స్పందించిన డాక్టర్ అనిల్ అందజేస్తామని సమాధానం ఇచ్చారు. ఎంపీడీవో సుమిత్రమ్మ మాట్లాడుతూ నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలనిఆర్థిక శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శులు సలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని అందుకు సంబంధించిన నిధులను మండల పరిషత్ నుంచి అందజేస్తామన్నారు ముఖ్యంగా దేశభని దృష్టిలో పెట్టుకొని నీటి ఎ సమస్య పండిత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని. కావున పంచాయతీ కార్యదర్శులు వారి గ్రామాల్లో చెత్త సేకరణ పై దృష్టి పెట్టాలని గ్రామాల్లో రాత్రి వేళ నిద్రించి ఉదయం నుంచి చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు పగిడ్యాల మండలం ఇంటి పన్ను వసూలు చేయడంలో చాలా వెనకబడి ఉందని వందశాతం పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జడ్పిటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు ఏ గ్రామానికి ఎవరు నియమించారని పంచాయతీ కార్యదర్శులకు తెలియకపోవడం విచారకరమన్నారు. సక్రమంగా విధులు నిర్వహించని పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవని జెడ్పిటీసీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అబ్బుర్ రహీం, ఎంఎస్ జీఓ మన్సూర్ భాష, ఏదో నాగేంద్ర కుమార్ , వెటర్నీ సర్జన్ డాక్టర్ రాగసంధ్య, సీడీపీవో మంగవల్లి, ఏపిఎం కళావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శేషమ్మ, ఎంఈఓ 1, సుభాన్ ఎంఈఓ 2, యర్రం మురళీమోహన్ రెడ్డి, ఏపీవో మద్దిలేటి, ఏవో మురళీధర్ , పీఆర్ జెఈ జావీద్ , పంచాయతీ కార్యదర్శి లక్ష్మి రాజరత్నమ్మ, వీరన్న యాదవ్ , ఖాశీం సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీఓ ఏఓకు వినతి



**మంత్రాలయం, ఏప్రిల్ 07, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గంలోని రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదోని ఆర్డీఓ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. కార్యాలయ ఏఓకు రైతుల సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు, సీపీఐ నాయకులు భాస్కర్‌యాదవ్, రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏళ్ల తరబడి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వం పీజీఆర్‌ఎస్‌లో పలుమార్లు సమస్యలను విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇంతవరకు ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. శ్రీ మఠం యాజమాన్యం దగ్గర రైతుల భూమికి సంబంధించి ఎటువంటి పత్రాలు ఉన్నాయో వాటిని రైతుల పత్రాలు కూడా పరిశీలించాలని అధికారులను కోరారు. కేవలం ఎఫ ఎల్ఆర్ రిజిస్టర్‌లో పట్టాదారు కాలములో శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం అని ఉన్నందున ఇది మఠం భూమి అని ఎండార్స్‌మెంట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఎఫ్ఎల్ఆర్ రిజిస్టర్ ఇప్పటిది కాకుండా మొట్టమదటి 1956 ఎఫ్ఎల్ఆర్‌లో తమ పెద్దల పేర్లు ఉన్నాయని, వాటిని చూపించకుండా ఇప్పుడున్న ఎఫ్ఎల్ఆర్ చూపిస్తున్నారన్నారు. మా పెద్దల పేర్లు ఎవరు చెబితే తీసేసారు ఏ బేస్‌పైన తీసేశారని రైతులు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో తాము ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కామటి రాగన్న, ప్రహ్లాదశెట్టి, సున్నం రఘు, వణికి నాగరాజు, తిప్పయ్య, గుడిసె కాశం, ఎంపీటీసీ వెంకటేష్, ఇడవనూరు నరసప్ప, గనేకంటి రఘు, పిల్లి భీమేష్, మీనిగి నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై డిప్యూటీ స్పీకర్ వ్యాఖ్యలు సరికాదు

– జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రేలంపాడు వెంకటేశ్వర్లు



**మద్దికెర, ఏప్రిల్ 07, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో డిప్యూటీ స్పీకర్‌గా, రాజ్యాంగబద్ధమైన కీలక పదవిలో ఉన్న రఘురామ కృష్ణంరాజు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రేలంపాడు వెంకటేశ్వర్లు అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన స్థానంలో ఉండి అదే రాజ్యాంగం ద్వారా రక్షణ పొందుతున్న వర్గాలపై విరుచుకుపడడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తోందన్నారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి అదే ప్రజల గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడడం అత్యంత దురదృష్టకరమన్నారు. కులాలు, మతాల మధ్య విబేధాలు రగిలించేవిధంగా మాట్లాడడం ఒక ప్రజాప్రతినిధికి తగిన ప్రవర్తన మాత్రమే కాదు అది సమాజానికి ప్రమాదకరమైన సంకేతమన్నారు. శతాబ్దాలుగా అణిచివేత, అంటరానితనం, అమానుష వ్యవస్థల వల్ల నలిగిపోయిన దళిత సమాజాన్ని మనుషులుగా నిలబెట్టింది డాక్టర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమేనని, రిజర్వేషన్లు, హక్కులు అనేవి ఎవరైనా ఇచ్చిన దానం కాదు.. అవి మా హక్కులు అని తెలిపారు. వాటిని అవమానించే హక్కు ఎవరికీ లేదని, ఆ హక్కుల పట్ల తక్కువ చేసి మాట్లాడడం రాజ్యాంగ ఆత్మను అవమానించడం వంటిదేనన్నారు. ఎస్సీలందరూ క్రైస్తవులే అంటూ టీవీ డిబెట్లలో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా తప్పుడు సమాచారం మాత్రమే కాదు, సమాజంలో విబేధాలను పెంచే ప్రమాదకరమైన వ్యాఖ్యలు అని అన్నారు. మా పేదరికాన్ని, మా బలహీనతలను మతాలతో ముడిపెట్టి మా బ్రతుకుల మీదే దాడి చేయడం మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. నిజంగా దళితుల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించాలన్నారు. దేవాలయాల్లో దళితులకు పూజారులుగా అవకాశాలు కల్పించగలవా...? దళితుల పిల్లలకు వేద పాఠశాలల్లో ప్రవేశం కల్పించగలవా... మీకు చేతనైతే పేద పిల్లలకు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలి అంతే గానీ ఇవి చేయకుండా కులాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టడం సమాజానికి హానికరమన్నారు. మీకు ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి పోటీ చేయాలన్నారు. అప్పుడు నిజమైన ప్రజాభిప్రాయం తెలుస్తుందన్నారు. రఘురామకృష్ణంరాజు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## డాక్టర్ స్వాతికి ఆత్మీయ సన్మానం




**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** అహోబిలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రధాన వైద్యాధికారిగా మూడ సంవత్సరాల నుండి ప్రజలకు వైద్యసేవలు అందించారు. ఉన్నత చదువుల నిమిత్తం వెళ్తున్న డా.స్వాతిని ఘనంగా సన్మానించారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈసందరర్భంగా డా.స్వాతి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతులుగా జీవించడానికి ప్రతిరోజు యోగ ధ్యానం, వ్యాయామంలు పాటించేవిధంగా ప్రజలను చైతన్యపరచాలన్నారు. అందుకు సంబంధించిన శాఖలతో వైద్యులు, ఆరోగ్యసిబ్బంది సమన్వయంతో పనిచేయడం బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. అలాగే వృత్తి పట్ల నాకు సహకరించి ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ అఫీసర్ డా.లిఖీత్‌రెడ్డి, కమ్యూనిటి హెల్త్ అఫీసర్ సుగుణ, డిప్యూటి హెల్త్ అఫీసర్ వెంకటరమణ, స్టాఫ్‌నర్సు ధనలక్ష్మీ, ఫార్మసీ అఫీసర్ వాసవీ, ల్యాబ్ టెక్నిషియన్ అనిల్‌కుమార్, హెల్త్ ప్రొవైడర్ జ్యోతి, పద్మజ, ఆశోక్, ఆరోగ్యకార్యదర్శులు లక్ష్మీకళ, రాణి, ఉశేన్‌బి, హేమలత, వెంకటమ్మ, స్వర్ణలత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సౌకర్యాలు కల్పించారు..భక్తులు మెచ్చారు..



**మహానంది, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఆలయానికి వచ్చే భక్తుల కోసం దేవస్థానం అధికారులు కల్పించిన సౌకర్యాలను చూసి భక్తులు మెప్పులు కురిపిస్తున్నారు. నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రంలో వేసవితాపం నుండి భక్తులు ఇబ్బందులు పడకుండా చలువపందిర్లతో పాటు టెంకాయ పీచుతో తయారుచేసిన మ్యాట్‌లను ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుచేశారు. దీంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్వయంగా ఆలయ అధికారి శ్రీనివాసరెడ్డి ఏఈవో మధు, సిబ్బందితో ఆలయ పరిసరాలను పరిశీలించారు. దర్శనం అనంతరం సేదతీరుతున్న భక్తులను పలకరించారు. ఎక్కడైనా సిబ్బందితో దర్శనంలో ఇబ్బందులు కలిగాయా అని అడగ్గా భక్తులు తమకు మంచి దర్శనం కలిగిందని సిబ్బంది కూడ సహకరించారని తెలిపారు. అలాగే లడ్డు పులిహోర రుచికరంగా ఉన్నాయన్నారు. ఉచిత ప్రసాదం అందడం చాల సంతోషంగా ఉందన్నారు. చాల ఆలయాలు దర్శనం చేసుకుంటూ మహానంది క్షేత్రానికి వచ్చామని ఇక్కడ సౌకర్యాలు చూసి ఆనందం వేసిందన్నారు. వారి వెంట టెంపుల్ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, నీలకంటేశ్వర్‌రాజు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, మనోజ్ తదితరులున్నారు.

## సర్పంచులకు ఘన సన్మానం



**వెల్దుర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో వెల్దుర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల సర్పంచులకు మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులకు ఆమె మండల వైకాపా నాయకులతో కలిసి శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి వారి సేవలను గుర్తించి అభినందించారు. కార్యక్రమానికి స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా గ్రామస్థాయిలో సర్పంచులు అంకితభావంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో, గ్రామాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచులు చూపిన చొరవ ప్రశంసనీయమని తెలిపారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో సర్పంచులు చేసిన కృషి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తూ పార్టీకి అండగా నిలిచిన ప్రతి సర్పంచ్‌కు పార్టీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో పని చేస్తూ పార్టీ విజయానికి సహకరించాలని కోరారు..ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా సేవలందించే అవకాశాన్ని కల్పించినందుకు కృతజ్ఞతగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిని వారు సన్మానించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్లు,ఎంపీపీలు, జడ్పిటిసిలు, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల తాలూకా అధ్యక్షులు, మండల అనుబంధ విభాగాలు అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టి మాట్లాడుతున్న మందకృష్ణ వ్యాఖ్యాలపై ధ్వజం

–రాష్ట్ర బ్రహ్మాణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షులు వెంకటరామరాజు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్‌పోరాట సమితి వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రిజర్వేషన్ అంశంపై బ్రహ్మాణులపై మరోమారు తీవ్ర వ్యాఖ్యాలు చేస్తు మీడియా సమావేశం నిర్వహించడం పట్ల ఏపీ బ్రహ్మాణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు వెంకటరామరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కర్నూలులో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల మందకృష్ణ మాదిగ బ్రహ్మాణుల జాతిపై చేస్తున్న వ్యాఖ్యాలను ఆయన తీవ్రంగా ఖండిచారు. బ్రహ్మాణ జాతిపై విషయం కక్కుతు మందకృష్ణ మతిచెడి మాట్లాడుతున్నారని రామరాజు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈవ్యాఖ్యాలను చూస్తుంటే మందకృష్ణ మాదిగను ఏదో రాజకీయ పార్టీ వెనక ఉండి నడిపిస్తున్నట్లు ఉందన్నారు. ఈనేపథ్యంలో బ్రహ్మాణులంతా ఐక్యంగా తిప్పికొట్టిన పక్షంలో ఒకనాడు కాశ్మీర్ పండింట్‌ల విషయంలో జరిగిన అన్యాయమే పునరావృతం అవుతుందని ఏపీబిఎస్ఎస్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు లయన్ వెంకటరామరాజు వ్యాఖ్యానించారు. ఈనేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఉన్న బ్రహ్మణులు అందరు కలిసి కట్టుగా పోరాటాలుచేసి మన హక్కులను సాధించుకునేందుకు మందుకు రావాలని కోరారు.


## భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి

– తహసీల్దార్ లక్ష్మీ నారాయణ



**హాలహర్వి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త;** భూ సమస్యలు పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ భూములు, ప్రభుత్వ స్థలాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. అలా వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ఐ రాజశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

## హంసవాహనంపై ఊరేగిన ఏకాంత రాముడు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** నగరంలోని మైన్ బజార్‌లో శ్రీరామాలయంలో మంగళవారం చైత్ర శుద్ధ చతుర్థి సందర్భంగా అంరంగవైభవంగా 101 వార్షికోత్సవాల్లో భాగంగా 7వ రోజు ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు మాళిగి హనుమేషాచార్య ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ మహాభిషేకం ప్రత్యేకంగా శ్రీఏకాంత రాములవారికి పుష్పాలంకరణ సేవలు చేశారు. అనంతరం కడప వాస్తవ్యులైన మాళిగి విద్యానిధి ఆచార్యులు ఆధ్వర్యంలో హోమపూర్ణాహుతి చక్రస్నానం, వసంతోత్సవం జరిపించారు. అలాగే బెంగుళూరు వాస్తవ్యులైన సుధాపండితులు శ్రీకాంతాచార్యులు రామాయన ప్రవచన మంగళసేవ చేసి భక్తులందరికి ఫలమంత్రాక్షతలు అందజేశారు. అనంతరం శ్రీఏకాంతరాముల వారు సీతాలక్ష్మణ హనుమత్ సమేతంగా హంస వాహనం ఎక్కి పురవీదుల గుండా ఊరేగారు. అనంతరం ఉత్సవ మూర్తులు నాగవేళి, మూకబలి సప్తరాగ వాయిద్యసేవ అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులు ఊంజల్ సేవ నిర్వహించారు. కెవి సుబ్బారెడ్డి సౌజన్యంలో అన్నప్రసాదం వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో ఉపేంద్ర విజయానంద్, మామిళ్ల పల్లి రాజేష్, సరస్వతి నర్సింగ్‌హోమం అధినేత కరివేన నిత్యానదానం సత్రం ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఎస్ ప్రాణేష్, సత్యప్రియ తీర్థమణికంఠ మాళిగి భానుప్రకాష్, మాళిగి వ్యాస్‌రాజ్ శ్యామాచార్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన జెండా కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు




**అవుకు రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో బిజెపి అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోషల్ మీడియా కన్వీనర్ హరికృష్ణ మాట్లాడుతూ ఏపీ బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆలోచనలో వచ్చిన కార్యరూపం ఏపీలో ప్రతిగ్రామంలో బిజెపి జెండా స్థూపం నిర్మించి జీవోట్యాగ్ చేసి క్యూఆర్ కోడ్ అమర్చడం జరుగుతుంది ఈక్యూఆర్‌కోడ్ స్కాన్‌చేస్తే ఆగ్రామానికి కేంద్రం రాష్ట్రం మంజూరు చేసిన అభివృద్ధి సంక్షేమపథకాలు వాటి నిధులు వివరాలు ప్రజలు తెలుసుకునేవిధంగా ఏర్పాటుచేయడం జరిగింది. నంద్యాల బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు నేతృత్వంలో కార్యక్రమం దిగ్విజయంగా జరపడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ హరికృష్ణ అవుకు మండల అధ్యక్షులు రవికుమార్, జనరల్ సెక్రెటరీ సతీష్‌కుమార్, జనసేన మండల అధ్యక్షుడు అజిత్‌రెడ్డి, శివ, బిజెపి నాయకులు మణికంఠ, రాజశేఖర్, ఉశేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశ పరీక్షకు సర్వం.. సిద్ధం..!

– ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు



**రుద్రవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రుద్రవరం ఆదర్శపాఠశాలలో 6వ తరగతి ప్రవేశపరీక్షలు ఈనెల 12న నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ఈనెల 12 ఆదివారం ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షకు కనీసం అరగంట ముందుగా చేరుకోవాలని సూచించారు. పరీక్షకు సంబంధించిన హాల్‌టిక్కెట్‌లు ఏపీవెబ్‌సైట్‌లో ఈనెల 5 నుంచి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టిక్కెట్‌లను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో హాల్‌టిక్కెట్ విషయంలో ఇబ్బందులు పడతారన్నారు. హాల్‌టిక్కెట్ అవసరమైన విద్యార్థులు పాఠశాల పనివేళల్లో పాఠశాల సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## బిజెపి జెండా అనుమతలు ఇవ్వకపోతే దీక్షకు సిద్ధం



**నందవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ అవిష్కణ అదేస్థలంలో అనుమతులు ఇవ్వకపోతే మండలంలో నిరాహారదీక్ష చేపడతామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గురురాజరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ శ్రేణుల మాటలు విని తమకు సంబంధిత అధికారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని నేపంతో పోలీసులు సగం కట్టిన జెండా కట్టనివ్వకుండా ఆపడం చాల బాధకరం అన్నారు. మండలంలో బాధ్యతాయుత అధికారి కూడ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ టీడీపీ జెండాకు మాత్రమే అనుమతులు ఇచ్చి దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య భారతీయ జనతాపార్టీ జెండాకు టీడీపీ శ్రేణులు, పోలీసులు ఎంపీడివో కలిసి బిజెపి జెండా కట్టకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడి తీరని అవమానం చేశారన్నారు. ఈనెల 9న నుంచి అమరణ నిరాహారదీక్ష చేస్తానని తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం




**వెలుగోడు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో స్టార్ యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ విహెచ్‌ఏ సహకారంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యాదికారులు భానుప్రకాష్, సులోచన, అనూష పాల్గొని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గురించి వివరించారు. ఢబ్ల్యూహెచ్ఓ ఏర్పడి 76 సంవత్సరాలు అయిందని, ఈ సంస్థ ప్రపంచ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజల ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడుదాం అనే నినాదంతో విజ్ఞాన శాస్త్ర ఆధారిత ఆరోగ్య పరిష్కారాలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. అలాగే మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో శాస్త్రీయ సహకారం యొక్క కీలక పాత్ర ఉంటుందని వారు తెలిపారు. ప్రపంచ ఐక్యత ముఖ్య ఉద్దేశ్యం తక్షణ ఆరోగ్య సంక్షోభాలను ఎదుర్కోవడానికి భాగస్వాములను బలోపేతం చేయడమే అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ అసిస్టెంట్ ముర్తుజావలి, స్టార్ యూత్ అసోసియేషన్ సంస్థ సిబ్బంది ఖాదర్‌వలి, లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసమే పి.ఎం. కిసాన్



**నందికొట్కూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆకాశవాణి పి.ఎం.కిసాన్ కార్యక్రమంలో ఆదర్శ రైతు గుజ్జుల గౌరీశ్వర్‌నాయుడు తెలిపారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రదాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కర్నూలు ఆకాశవాణి కేంద్రం ప్రత్యేక చార్చా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరుకు చెందిన ఆదర్శరైతు గుజ్జుల గౌరీశ్వరనాయుడు పాల్గొని ప్రసంగించారు.కర్నూలు ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ గుర్రం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు రైతులకు పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఆర్థిక భరోసాతో పి.ఎం.కిసాన్ పథకం ద్వారా అందుతున్న పెట్టుబడి సాయం రైతులకు ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు. అర్హులైన ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ ప్రక్రియలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ప్రభుత్వ పథకాలతో పాటు రైతులు ఆధునిక వ్యవసాయ వైపు అడుగులు వేయాలనిసూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సామాన్యులకు చేరవేయడంలో ఆకాశవాణి పోషిస్తున్న పాత్ర ప్రశంసానీయమని ఆయన కొనియాడారు.

## మీడియా స్వేచ్ఛపై దాడులు.. ప్రజాస్వామ్యానికి ముప్పు..!

– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం, ఏప్రిల్ 07, ప్రభాతవార్త;** మీడియా స్వేచ్ఛపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పు అని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిజాలను వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా సంస్థలపై దాడులు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం ముందు వైసీపీ నాయకులు నిర్వహించిన ఆందోళనలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యలన్నారు. భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు కానీ మీడియాను బెదిరించడం, కార్యాలయాల్లోకి దూసుకెళ్లే ప్రయత్నాలు చేయడం సరైన రాజకీయ సంస్కృతి కాదన్నారు. నిజాలను, ప్రశ్నలకు సమాధానలతో ఎదుర్కోవాలే గానీ దౌర్జన్యాలతో కాదన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడడం ప్రతిఒక్కరి బాధ్యత అని, బెదిరింపులు, దాడులతో నిజాన్ని ఆపలేరన్నారు. నిజం ఎప్పటికీ గెలుస్తుందని చెప్పారు.

## రైతుల భూ సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలి



**గోనెగండ్ల, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** రెవెన్యూ అధికారులు గ్రామాలలో చేపడుతున్న రీసర్వేలలో భూ సమస్యలు తల్లెత్తితే అధికారులు వాటికి శాశ్విత పరిష్కార మార్గాన్ని చూపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగన్న,రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు మాలిక్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరాములు,ఏఐటీయూసి తాలుకా సహాయ కార్యదర్శి గణేష్ అన్నారు. మంగళవారం గోనెగండ్ల తహశీల్ధార్ కార్యాలయం దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న రీ సర్వే పనులు రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు.సర్వే పనులను అధికారులు పారదర్శకంగా చేపట్టాలన్నారు.రీ సర్వే సమయంలో సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు.సర్వే చేసిన భూములలో ఎల్‌పీ నెంబర్లు జాయింట్‌గా ఉండటం భూవిస్తీర్ణం తక్కువగా ఉండటం అన్‌లైన్‌లో తప్పుగా చూపడం అసమస్యల కోసం రైతులు తహశీల్ధార్ కార్యాలయాల చుట్టు తిరగడం దీనికి అంతా అధికారుల నిర్లక్ష్యంమే కారణం అని వారన్నారు.కావున అధికారులు సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్ధార్ రఘువీరకు వినతి పత్రం అందజేశారు. సంఘం నాయకులు నరసింహులు, శ్రీనివాసులు, రంగన్న, వెంకట్రాముడు,పాల్గొన్నారు.

## గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవు



**వెల్దుర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** గ్రామంలో ఎవరైనా సరే గొడవలకు దిగితే కఠిన చర్యలు తప్పవని వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ అన్నారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలో ఇటీవల ఇరువర్గాల వారు చిన్నపాటి గొడవకు దిగిన విషయం తెలిసిందే. ఇలాంటివి పునరావృతం కాకుండా వెల్దుర్తి సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై నరేష్ తో కలిసి మంగళవారం రాత్రి రామళ్లకోట గ్రామంలో ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని వారికి సూచించారు. పోలీస్ కేసులతో వచ్చే ఇబ్బందులను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిధుల వినియోగంపై.. విచారణ




**రుద్రవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయితీ రుద్రవరంలో ఏర్పాటు చేసిన నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీమ్ లీడర్స్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందజేసిన నిధులపై మంగళవారం న్యూఢిల్లీ ఎంవోఆర్డీ వారి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీమ్ లీడర్స్ ఆశోక్‌కుమార్ సార్స్ అండర్ సె క్రెటరీ మోర్డ్ న్యూఢిల్లీ రబల్‌కుమార్ ఎకనామిక్ అఫీసర్ మోర్డ్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా పెన్షన్, హౌసింగ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఐసిడిఎస్ మొదలగు వాటికి సంబంధించిన నిధుల ద్వారా మహిళలకు, రైతులకు అందజేసిన నిధులపై విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు. ఈవిచారణలో భాగంగా మండల కే ంద్రంలోని చంద్రుని పేటలో ప్రధానమంత్రి అవాస్‌యోజన పథకం కింద మంజూరైన గృహాలను వారు తనిఖీచేశారు. అలాగే పడమటి వీధిలోని పీఎంఈజీపీ స్కీం కింద బ్యాంకులు అనుసంధానం చేసుకొని ఇచ్చిన రుణాలను లబ్ధిదారులు ఎలా వినియోగించుకుంటున్నారో నేరుగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి వారు రుణాల ద్వారా పొందిన గేదెలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈపథకం ద్వారా మీకుటుంబానికి ఆదాయం చేకూరుతుందా లేదా అని తెలుసుకున్నారు. ఈసందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించిన రుణం మాకు ఎంతగానో దోహద పడుపడుతుందని వారు సంతోషం వ్యక్తపరిచారు. నిధుల వినియోగంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధి పథకంలో పనిచేసే కూలీలు ఏపీడీ



సాంబశివరావును వారు ప్రశ్నించారు. పనిచేసే ప్రాంతాల్లో గుడారాలు, మజ్జిగ, మంచినీటిని, ప్రథమ చికిత్స కిట్‌లను ఏర్పాటు చేయాలని ఉన్నతాది కారులు చెబుతన్నా మాకు ఏమి ఏర్పాటు చేయలేదని వారు సమావేశంలో అవేదక వ్యక్తం చేశారు. ఇందుకు ఏపీడీ సాంబశివరావు స్పందిస్తు మీరు అడిగిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఏపీవో గౌరిబాయి, డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖరయ్య, హౌసింగ్ ఏఈ నాగరాజు, ఈఓపీఆర్డీ ప్రసాద్‌రెడ్డి, ఏపీఎం వసంతకుమారి, పీఆర్ఏఈ కమాల్‌సాహేబ్, ఉపాధి హామి ఈసీ సుబ్బన్న, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, సునీల్‌కుమార్‌రెడ్డి, వీఆర్వోలు సంజీవరెడ్డి, విశ్వనాథ్, వెలుగు సీసీ జయపాల్, పొదుపు మహిళలు, రైతులు పాల్గొనా న్నరు.


# పెళ్లి కారు.. ప్రమాదం

**: పెళ్లికూతురు సహా ఆరుగురికి తీవ్ర గాయాలు**

**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
కర్నూలు టౌన్‌లోని పెదపాడు బ్రిడ్జి టర్నింగ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు కార్లు ఢీకొనడంతో పెళ్లికి వెళ్తున్న కారులో ఉన్న పెళ్లికూతురు శివలక్ష్మి సహా మొత్తం ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో శివలక్ష్మి తలకు తీవ్ర గాయం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కారులో ఉన్న చిన్నపిల్లలు కార్తిక్ (1 సంవత్సరం) సీరియస్ గా ఉంది, సుహాసిని (2 సంవత్సరాలు), మానస (11 సంవత్సరాలు) గాయపడ్డారు. మాని సకు పళ్లకు గాయమైనట్లు తెలుస్తుంది. కారులో ఒక గర్భిణీ రేవతి కూడా ఉండగా ఆమె పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు, ఆమెతో పాటు వరలక్ష్మి , డ్రైవర్ అంజి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉంది.







గాయపడిన వారిని సమీపంలోని అమీ లియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, పెళ్లికూతురు మరియు చిన్నారు లను ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తున్నారు. వివరాల ప్రకారం,



శివలక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రిలో అనస్తియా టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తుంది. తల్లిదండ్రులను కోల్పోయిన శివలక్ష్మి చిన్ననాటి నుంచి బాబాయి వద్ద పెరిగింది. ఆమెకు గూడూరుకు చెందిన యువకుడితో వివాహం నిశ్చయమైంది. తెల్లారితే తలంబ్రాలు జరగాల్సి ఉండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు ఆసుపత్రి వద్ద మిన్నంటాయి. ఇక ఎదురుగా వచ్చిన మరో కారులో కూడా సుమారు పది మంది ప్రయాణిస్తుండగా, వారందరినీ అమిలియో ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందిస్తున్నట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

**: ఘనంగా నిర్వహణ – డిఎంహెచ్వో డాక్టర్ వై కామేశ్వర ప్రసాద్**




**కర్నూలు, హాస్పిటల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
ఆరోగ్యం కోసం విజ్ఞానంతో కలిసి నడుస్తాం" అనే నినాదంతో జిల్లాలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో సదస్సులు, ర్యాలీలు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వై. కామేశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో అధికారులు, సిబ్బంది, ఆశా మరియు అంగన్వాడి కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొని అవగాహన నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయం నుండి జనరల్ హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించి తిరిగి కార్యాలయానికి చేరుకున్నారు. డా. కామేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ యోగా, శారీరక వ్యాయామం, పరిశుభ్రత, సమతుల్య ఆహారం వంటి అలవాట్ల ద్వారా అనారోగ్యాన్ని దూరం చేసి శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైనీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లకు కల్లు పరిపాలనపై శిక్షణ



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
కర్నూలుజిల్లా కు కేటాయించబడిన ట్రైనీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లకు కల్లు దుకాణాల లైసెన్సుల మంజూరు మరియు కల్లు పరిపాలన విధానాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. కర్నూలు డి.పి.ఇ.ఓ శ్రీ మచ్చా సుధీర్ బాబు ఆధ్వర్యంలో మద్దికేర మండలం సుబ్బరాయనపల్లె ఈత వనం వద్ద ఈ శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా కల్లు దుకాణాల లైసెన్సుల రకాలు, లైసెన్సుదారులకు ఈత చెట్ల కేటాయింపు, చెట్ల నుంచి కల్లు సేకరణ విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈత వనం సంరక్షణ చర్యలు, కొత్త లైసెన్సులు జారీ సమయంలో పాటించాల్సిన నియమాలు, లైసెన్సుల పునరుద్ధరణ విధానం, కల్తీ కల్లును అరికట్టే చర్యలు, కల్తీ గుర్తింపు విధానాలు వంటి అంశాలపై వివరంగా శిక్షణ ఇచ్చారు. అలాగే, ఈత చెట్లు గీయు విధానాన్ని లైసెన్సుదారుల ద్వారా శిక్షణార్థులకు ఆచరణాత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ రామకృష్ణారెడ్డి, సీఐలు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్, స్వర్ణలత, సబ్ ఇన్స్పెక్టర్లు రెహనా, రాజేష్ తదితరులు మరియు జిల్లాకు కేటాయించబడిన ఏడు మంది ట్రైనీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన దాడిని ఏపీ హంస ఆగ్రహం

**: వార్త కథనానికి స్పందన**

**ఆత్మకూరు ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై దాడి చేసిన శీర్షిక మంగళవారం వార్త జాతీయ దినపత్రికలో ప్రచురించిన విషయం పాఠకులకు అందరికీ తెలిసిందే ఈ కథనానికి ఏపీ హంస అసోసియేషన్ కమిటీ సభ్యులు స్పందించారు విధి నిర్వహణలో ఉంటూ వైద్య ఆరోగ్యశాఖలో సిబ్బందిపై దాడులు చేస్తే ప్రజలకు రోగులకు ఎలా సేవలు అందించాలని ఆరోగ్యశాఖ సిబ్బంది ఏపీ హంస అసోసియేషన్ ఆత్మకూరు తాలూకా పక్షాన తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఏపీ హంస తాలూకా అధ్యక్షులు టి.కరుణాకర్ ఏపీ హంస తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ రహమతుల్లా ఖాన్ ఏపీ హంస ఆత్మకూర్ తాలూకా పబ్లిసిటీ సెక్రటరీ నాగశేషులు ఏపీ హంస వైస్ ప్రెసిడెంట్ ఈసీ బ్రాస్కర్ మాట్లాడుతూ ఆరోగ్యశాఖలో ఎంతోమందికి సేవలందిస్తున్న సిబ్బందిపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రస్తుతం సమాజంలో ప్రజలకు అందించే సేవ ఆరోగ్యశాఖ ఎంతో కీలకంగా ఉంటుందని కొనియాడారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందిపై దాడులు చేస్తే విధులు ఎలా నిర్వహించాలని ఏపీ హంస అసోసియేషన్ తాలూకా కమిటీ సభ్యులు తమ ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరికి వైద్యరంగంలో సేవలందిస్తున్న ఆరోగ్యశాఖపై దాడులు చేస్తే ఏపీ అంస ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీ హంస కమిటీ సభ్యులు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# భూగర్బ జలమట్టం పెంపుకు.. సమగ్ర చర్యలు తీసుకోండి

**నంద్యాల, ఏప్రిల్ 7,ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాలో భూగర్భ జలమట్టాన్నిఇ గణనీయంగా పెంచేందుకు అన్ని శాఖల అదికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టరురాజకుమారి మండల స్థాయి అదికారులను అదేశించారు.మంగళవారము కలెక్టరేట్ ని వీడియో కాన్ఫరెన్సుహాల్లో జలదార జలమారతి కార్యక్రమంపై మండ లస్థాయి అదికారులతో వీడియో కన్ఫరెన్సు నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. అఈ సయావేషములో జిల్లా భూగర్భ శాఖ అదికారి రఘురాము జలవరరుల శాఖఅదికారి శివశంఖరు ద్వామా పిడి సూర్యనారాయణ మూర్తి తదితర శాకల అదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ .జిల్లాలో మేజరు ఇరిగేషన్ పరిదిలో 215 టియంసిలు మీడియం ఇరిగేషన్ కింద 37.59టియంసిలు మైనరు ఇరిగేషన్ కింద 330 చెరువుల ద్వారా 5.5 టియంసిల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నట్లు



తెలిపారు.ఈ జలవనరుల్పింటినీ క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి యధావిదిగా పనురుద్ధరించడము ద్వారా భూగర్బ జలాల స్థాయి క్రమంగా పెరుగుతోందని వెల్లడించారు. ట్యాంకులను అనుసందానము చేయడము ద్వారా జలపాత వ్యవస్త(కాస్కేడ్0 మరింత బలోపేతము అవుతుందని బేసిన్ కనెక్లివిటి ద్వారా అవకాశము ఉందన్నారు. వాగులకు నీరు సరఫరా చేసే మార్గాల్లో అడ్డంకి ఉన్నచెట్లను నీటి నిల్వ సాద్యము కాదని స్పష్టంచేశారు. ఇందుకు అవసరమైప పనులను ఉపాది హామీ నపథకము ద్వారా వేగవంతముగా పూర్తి చేయాలని సూచించారు. ఉపాది హామీ పనులను 100శాతము పూర్తి చేయలని అదికారులను అదేశించారు. అలాగే వాగులు చెరువులపై ఉన్న అక్రమణలను వెంటనే గుర్తింఇచ తొలగించేందుకు తహవీలుదారులు తక్షణ చర్యలు చేట్టాలని తెలిపారు. ఈ పనుల అమలల్లో కార్మికులును సమృదిందగా వినియోగించాలిన సూచించారు. ఈకార్యక్రమాల ద్వారా చేపట పెంపకాన్ని అబివృద్ధి చేయడముతో పాటు బంజరు భూములను సాగులోకి తీసుకుని రావచ్చని పశుగ్రాసం పెంపు మరియు చెరువులు పరిసర ప్రాంతాల్లో పచ్చదనము పెంపునకు ఇది దోహదపడుతుందన కలెక్టరు వివరించారు.అదనముగా విద్యుత్ వినయోగాన్ని తగ్గించే చర్యలపై కూడా దృష్టి సారించాలని అదికారులకు సూచించారు.

# కర్నూలు ప్రాజెక్టులను విస్మరిస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం

**: ఆలూరు ప్రాంతానికి వేదవతి ప్రాజెక్ట్ సంజీవిని లాంటిది**

**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా ఆలూరు, హాలహర్వి తదితర మండలాలు సహా పరిసర ప్రాంతాల అభివృద్ధికి అత్యంత కీలకమైన వేదావతి ప్రాజెక్ట్ అమలులో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, జాప్యం మరియు పరిపాలనా నిర్లక్ష్యంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మిస్తే ఈ ప్రాంతంలోని వేలాది మంది రైతులకు సుమారు 80 వేల ఎకరాల ఆయకట్టు అమలు లోకి వస్తుందనీ, ఎందరికో జీవనాధారమైన ఈ ప్రాజెక్ట్ సాగునీటి సదుపాయం కల్పించడం, భూగర్భ జలాల స్థాయిని పెంపొందించడం మరియు కరువు ప్రభావితమైన ఈ ప్రాంతాల అభివృద్ధికి కీలకంగా మారుతుంది,



పలుమార్లు హామీలు ఇచ్చినా ప్రాజెక్ట్ పురోగతి నిరాశాజనకంగా ఉండటం విచారకరం. ఈ ఆలస్యం రైతుల పంటలు, జీవనోపాధి మరియు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది అని, ఇది ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది అని అన్నారు. కాబట్టి ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిపై తక్షణ సమీక్ష చేపట్టి, ఆలస్యానికి కారణమైన అంశాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు పనులను వేగవంతం చేసి స్పష్టమైన టైమ్‌లైన్‌తో ప్రజలకు పారదర్శక సమాచారం అందించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ గట్టిగా డిమాండ్ చేస్తోందని క్రాంతి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ. సూర్య ప్రకాష్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి. సాంబశివుడు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి, మరియు స్థానిక నాయకులు ఆలూరు మండల కన్వీనర్ పూల రామాంజినేయులు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లక్ష్మన్న, ఆలూరు మండల సీనియర్ నాయకులు బంగారు వీర ప్రసాద్, మాజీ జిల్లా కార్యదర్శి కేపీ రహీమ్ బాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్, హత్తిబెలగల్ పఠాన్ సద్దాం, ఖాదర్ పాల్గొన్నారు.

# ఆదోని కూటమిలో.. ముదిరిన రాజకీయ సెగ

**- ఎమ్మెల్యే వర్సెస్ టిడిపి మైనార్టీ నాయకుడు సాదీ రౌఫ్**


**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**
ఆదోని రాజకీయాల్లో మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ఎమ్మెల్యే పార్థసారథి పై షాహి జామియా మసీదు ట్రస్ట్ చైర్మన్ సాదీ రౌఫ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనపై ఉన్న అవినీతి మరకలను కప్పిపుచ్చుకోవడానికే ఎమ్మెల్యే మసీదును రాజకీయాల్లోకి లాగుతున్నారని మండిపడ్డారు. ఆదోని పట్టణంలో ఎమ్మెల్యే పార్థసారథి వర్సెస్ సాదీ రౌఫ్ అన్నట్లుగా రాజకీయం వేడెక్కింది. మసీదు నిర్వహణపై ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు, సాదీ రౌఫ్ ఆధారాలతో సహా గట్టి కౌంటర్ ఇచ్చారు.అవినీతిని డైవర్ట్ చేసే కుట్ర! పది లక్షల రూపాయల లంచం తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే, ఆ విషయం నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తనను బ్లేమ్ చేస్తున్నారని సాదీ రౌఫ్ ధ్వజమెత్తారు. ముస్లిం నేతల ఇళ్లకు వెళ్లి మద్దతు కోసం ప్రాధేయపడటం ఎమ్మెల్యే అజ్ఞానానికి పరాకాష్ట అని, ఇటువంటి క్రిమినల్ ఆటలు తన ముందు సాగవని ఆయన హెచ్చరించారు. లెక్కల దగ్గర తగ్గేదే లేదు పూర్తి పారదర్శక! మసీదు ఆదాయం మరియు ఖర్చుల విషయంలో ఎమ్మెల్యేకు సాదీ రౌఫ్ సూటి సవాల్ విసిరారు. ఆదాయం, వినియోగం మసీదుకు వచ్చే 4 నుండి 5 లక్షల రూపాయల అద్దె ఆదాయాన్ని ఇమామ్, ఖతీబ్, మోజన్, ఫరాష్ వంటి సేవకులకు జీతాలు ఇవ్వడానికి, అలాగే కరెంట్ బిల్లులు మరియు మున్సిపల్ టాక్స్‌ల కోసం వాడుతున్నామని వివరించారు గత తొమ్మిదేళ్లగా ప్రతి నెలా మసీదు బయట నోటీస్ బోర్డులో ఆదాయవ్యయాల పట్టికను ఉంచుతున్నామని, ఏ మతస్తులైనా వచ్చి ఆ లెక్కలు తనిఖీ చేసుకోవచ్చని స్పష్టం చేశారు."ఎవరైనా వచ్చి లెక్కలు అడిగితే రెడ్ కార్పెట్ వేసి మరీ చూపిస్తాం.. కానీ నీలాంటి అవినీతిపరుడికి లెక్కలు చెప్పాల్సిన అవసరం మాకు లేదు" అని ఎమ్మెల్యేను ఉద్దేశించి ఘాటుగా స్పందించారు. సేవే తప్ప స్వార్థం లేదు! మసీదు ట్రస్ట్ చైర్మన్‌గా తాను ఒక్క రూపాయి కూడా ఆశించడం లేదని రౌఫ్ ఉద్వేగంగా ప్రసంగించారు. "మసీదులో నేను తాగే టీ నుండి, అక్కడ నేను కూర్చునే కుర్చీ, ఫర్నిచర్ వరకు అంతా నా సొంత డబ్బుతో సమకూర్చుకున్నవే. మసీదు సొమ్ముతో ఎక్కడా దావత్‌లు తినలేదు. మసీదు ఆస్తులు వక్ఫ్ బోర్డు పాలనలోకి వెళ్లకుండా, తన సొంత డబ్బుతో లక్షల రూపాయల లాయర్ ఫీజులు చెల్లించి మసీదును



కాపాడుతున్నానని ఆయన గుర్తు చేశారు. ఆస్తుల పై కన్నేసిన ఎమ్మెల్యే? ఆదోని పెద్ద మసీదు ఆస్తులను చూసి ఎమ్మెల్యే కళ్లు తిరిగాయా అన్న అనుమానం కలుగుతుందని రౌఫ్ ఎద్దేవా చేశారు. తాను అవినీతి చేస్తున్నానని, అందరూ తనలాగే ఉంటారని ఎమ్మెల్యే అనుకోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని సాదీ రౌఫ్ పేర్కొన్నారు కేవలం సేవా దృక్పథంతోనే తాను పనిచేస్తున్నానని, ఆ విషయం ఆదోని ముస్లిం సోదరులందరికీ తెలుసని ఆయన స్పష్టం చేశారు.మొత్తానికి సాదీ రౌఫ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఆదోనిలో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. లంచం ఆరోపణల పై ఎమ్మెల్యే పార్థసారధి ఏ విధంగా సమాధానం చెప్తారో, ఈ రచ్చ ఎక్కడికి దారితీస్తుందో వేచి చూడాలి.

# ఎస్సై పదోన్నతి.. పరీక్షలు..!





**: పోలీసు శిక్షణ కేంద్రంలో నిర్వహణ**
**: రాయలసీమ జోన్ నుంచి 72 మంది అభ్యర్థులు హాజరు**
**: ఇండోర్ పరీక్షలు పూర్తి.. రేపు ఔట్‌డోర్ పరీక్షలు**

**కర్నూలు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**
పోలీసు శాఖలో ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్‌కు సబ్ ఇన్‌స్పెక్టర్ పదోన్నతుల కోసం నిర్వహిస్తున్న ఎంపిక పరీక్షలను మంగళవారం కర్నూలు జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో పరిశీలించారు. కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ పరీక్షలను ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ పరిశీలించి, నిర్వహణ తీరును సమీక్షించారు. రాయలసీమ జోన్ పరిధిలోని ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్ మొత్తం 72 మంది ఈ ఎస్సై పదోన్నతి పరీక్షలకు హాజరయ్యారు. ఇండోర్ పరీక్షలలో పేపర్1లో భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ), నేర ప్రక్రియ కోడ్ (సీఆర్ పీసీ), భారతీయ సాక్ష్యాధారాల చట్టం, ప్రత్యేక మరియు స్థానిక చట్టాలపై ప్రశ్నలు అడిగారు. పేపర్2లో పోలీసు విధానం, విచారణ న్యాయం, వైద్య అంశాలు, నేర వైజ్ఞానిక శాస్త్రం, వేలిముద్రలు, పాదముద్రలు, శాస్త్రీయ సహాయం, నేర నిరోధక విధానాలపై పరీక్షలు నిర్వహించారు. ఏప్రిల్ 8న ఔట్‌డోర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందులో డ్రిల్లు, ఆయుధాలపై పరిజ్ఞానం, నేర స్థల పరిశీలన, మౌఖిక పరీక్ష (ఓరల్ టెస్ట్) వంటి అంశాలను పరీక్షించనున్నారు. పరీక్షల నిర్వహణకు డిటిసి ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా, వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ పరీక్షలలో ప్రతిభ కనబరచిన అభ్యర్థులకు సబ్ ఇన్‌స్పెక్టర్ హోదాలో పదోన్నతులు కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, డిఎస్పీ దుర్గాప్రసాద్, డిఎస్పీలు శ్రీనివాసులు, బాలస్వామి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ వైద్యులు, నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, డిఐజి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

**: డాక్టర్. శంకర్ శర్మ**

**కర్నూలు సీటీ , ఏప్రిల్ 7, ప్రభాతవార్త :**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తన క్లినిక్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డాక్టర్. శంకర్ శర్మ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈసంవత్సరం టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్ అనే నిదానం తో అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. భూమి మీద ఉన్న అన్ని జీవరాసులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పర్యావరణం మంచిగా ఉంటుందన్నారు. కేవలం మనవులు మాత్రమే ఆరోగ్యంగా ఉండి ఇతర జీవరాసులను మరియు చెట్లను సంరక్షించక పోతే పర్యావరణ సమతుల్యం దెబ్బతిని అనేక సమస్యలు వస్తాయని డాక్టర్. శంకర్ శర్మ పేర్కొన్నారు. ఆరోగ్యం ప్రతిఒక్కరికి ప్రాదమిక హక్కు అని అందరూ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని కోరారు. ప్రతిమనిషి తన ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు పక్కవారి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. మూడనమ్మకాలను కాకుండా సైన్స్ ను నమ్మి వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం ఆహారంలో మార్పుల వల్ల ఎన్నో సమస్యలు వస్తున్నాయని జంక్ పుడ్ జోలికి పోకపోడం ఉత్తమం అన్నారు. ఆరోగ్యం విషయంలో ఒకరికిఒకరు సహాయం చేసుకుంటూ ప్రపంచ దేశాలు కలిసి మెలిసి ఉండాలన్నారు. ఆరోగ్య విషయంలో కరోనా ఒక గుణపాఠం అని అలాంటి విపత్తు తిరిగి రాకూడదంటే అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.

# పసరపాడు సచివాలయం తనిఖీ.. ఉద్యోగి సస్పెండ్

**: ఆన్‌లైన్ హాజరులోపం సిబ్బందికి షోకాజ్ నోటీసులు**



**నంద్యాల, ఏప్రిల్ 7,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లా పసరపాడు సచివాలయంను జిల్లా కలెక్టరు రాజకుమారి అకస్మికంగా తనికీ చేసి అక్కడ మద్యం సేవించి విదులలకు వచ్చిన ఉద్యోగి విజయబాస్కరరెడ్డి సస్పెండ్ చేశారు. మంగళవారము మధ్యహ్నము కలెక్టరు రాజకుమారి గోస్పాడు మండలంలోని సచివాయంను అకస్మికంగా తనికీ చేశారు. అక్కడ అమె హాజరు పట్టినితోపాటు పలురికార్డులను క్షుణంగా పరివీలించారు. అలాగే మద్య సేవించి విదులకు హజరైన పంచాయతీ సెక్రటరీ విజయబాస్కరరెడ్డి ని కలెక్టరు పసిగిట్టి వెంటనే పోలీసులు సహాయంలో అతనికి బ్రీచ్ అనలైజర్ పరీక్షలకు నిర్వహించారు. ఈ పరీక్షలో అయనకు 100యంయల్‌కు 65శాతము ఎంజిఅల్కొ హాల్ స్థాయి నమోదు కావడముతో వెంటనే అతనికి సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామసచివాలయాల్లో అన్లఇన్ అటెండెన్సు వేయని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జాకరీ చేశారు. సర్వగ్రామ్ స్వర్ణవార్డు డిప్యూటి యంపిడిఓకు చార్జిస్ ప్రేమ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ పిరదర్శకత తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సేవలు అందించడంతో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండదని కలెక్టరు హెచ్చరించారు.

# ఆదోని వన్ టౌన్ ఎస్ఐ సమీర్ భాష వి.ఆర్ కు..

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**
ఆదోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సమీర్ భాష. గత వారం రోజుల కిందట పేకాట ఆడుతున్న వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి వారి వద్ద నుండి డబ్బులు తీసుకుని వదిలేసినట్టు, నాటు సారా పట్టుకొని ఒక వ్యక్తి దగ్గర నుండి డబ్బులు తీసుకుని వదిలిపెట్టినట్టు ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ వి.ఆర్ కు రిపోర్ట్ చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

# బాల్యవివాహాన్ని రద్దు చేయించిన శక్తి టీం

**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:**
ఆదోని 2 టౌన్ పరిధి క్రాంతి నగర్ లో ఆదోని సబ్ డివిజన్ శక్తి టీం కి బాల్య వివాహం ఫిక్స్ చేసినట్టు సమాచారం రావడంతో వారి దగ్గరకు వెళ్లి బాల్య వివాహం చేయడం చట్టరీత్య నేరం అని తెలిపి మరియు బాల్య వివాహం చేయడం వల్ల జరిగే ఇబ్బందుల గురించి తెలిపి వారికీ కౌన్సిలింగ్ చెసి వివాహం రద్దు చేయించిన శక్తి టీం మెంబర్స్ జూశిది ఉమెన్ పిసి 3086 రాజేశ్వరి, పిసి నాగరాజ్ ,ఆదోని 2 టౌన్ పోలీస్ సిబ్బంది , ఐ సి డి ఎస్ సూపెర్వైసోర్ సావిత్రి , సచివాలయం మహిళా పోలీస్ రాజేశ్వరి, వీఆర్వో మాణికం, ఏఎన్ఎం జ్యోతి కౌన్సిలింగ్లో పాల్గొన్నారు

